జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 5 | మార్చి | 2025 ◆ పేజీలు : 5

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ క్రైం, మార్చి 04, ప్రజాజ్యోతి:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా డ్రోన్ల వినియోగం పై,డీజే ల వినియోగంపై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై నిషేధ ఆజ్ఞలు అమలు

మిగతా 2 లో...

- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది..
- మల్క కొమురయ్యది చారిత్రక విజయం...
- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ ప్రధాన భూమిక పోషించింది..
- 317 జీవో కు వ్యతిరేకంగా కొట్లాడిన బిజెపిని, మోడీ ప్రభుత్వ పాలనపై ఉన్న విశ్వాసాన్ని ఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో చూపెట్టారు.
- కాంగ్రెస్ , బిఆర్ఎస్ లు రెండు ఒక్కటై ఎన్ని కుట్రలు చేసిన ఉపాధ్యాయులు తిప్పి కొట్టి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు..
- ఎన్నికలు స్ఫూర్తిగా మారాయి,తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైంది.లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి దమ్ము చూపిస్తాం...
- రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో , దిశ నిర్దేశంలో ఇది మూడో విజయం ..
- మల్కా కొమురయ్య విజయం నరేంద్ర మోడీకి, బిజెపి కార్యకర్తలకు, తపస్ కి అంకితం
- కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..
- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూడా గెలుస్తున్నాం...
- కరీంనగర్లో టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు..





# ఉద్యోగ ఉపాధ్యాయులకు... సెల్యూట్...

బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్...

**కరీంనగర్ బ్యూరో, మార్చి 04, (ప్రజాజ్యోతి)** ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొము రయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తలందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందని , ప్రస్తుతం ఎంతోమంది ఉపాధ్యాయులు తపస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలను నమ్మి ఓటు వేస్తామని, 12 లక్షల 70 వేల టాక్స్ ఎగ్జామ్షన్ మరిచిపోమని ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రచార సందర్భంగా తెలియజేశారని , శక్తివంతమైన దేశంగా భారతదేశాన్ని

మిగతా 2 లో...

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

## తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలు




**కరీంనగర్ క్రైం,మార్చి 04, ప్రజాజ్యోతి:** తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా రాత్రి కన్నపు నేరాలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగను కొత్తపల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం నగ్రాలే,ట్రైనీ ఐపీఎస్ అధికారిని వసుంధర యాదవ్ లు వివరాలను వెల్లడించారు,మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దార్ జిల్లా తండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోర్ గ్రామానికి చెందిన ప్రదీప్ (30) మరో 8 మంది ముఠా సభ్యులు గత సంవత్సర కాలం నుండి కరీంనగర్ జిల్లాలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని అర్ధరాత్రి వేళల్లో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ నుండి ట్రావెల్స్ బస్సుల

మిగతా 2 లో...

ప్లాష్ ...ప్లాష్..

# అర్టీసీ బస్సు... ట్రాలీ ఆటో ఢీ

## ఒకరు మృతి





**జగిత్యాల అర్బన్, మార్చి 4, ప్రజాజ్యోతి:** జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ వద్ద మంగళవారం రాత్రి మెట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటోను ఢీకొని ట్రాలీలో ఉన్న... టి ఆర్ నగర్ కు చెందిన గంగాధర్ అనే వ్యక్తి మృతి ..ఆటోలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి జలందర్ కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. రూరల్ ఎస్సై సధాకర్ ప్రమాద స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు... కరీంనగర్ నుండి ఆర్టిసి బస్సు మెట్పల్లి కి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది... వివరాలు తెలియాల్సి ఉంది.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు.అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు,పాటలు,ప్రసంగాలు,రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు.ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి...)

ద్వారా నిజామాబాద్ చేరుకుంటారు.అక్కడి నుండి కరీంనగర్ కు బస్సుల ద్వారా బస్టాండ్ కు చేరుకుని కాలినడకన సంచరిస్తారు.ఉదయం నుండి సాయంత్రం వరకు రెక్కీ నిర్వహిస్తారు.దొంగతనానికి పాల్పడాలని నిర్ణయించుకున్న సమీప ప్రాంతంలోని పొదల్లోకి చీకటి పడే వేళల్లో చేరుకుని ఉంటారు.రాత్రి 12:00 గంటలు దాటిన తర్వాత పొదల్లో నుండి బయటకు వచ్చి తాళం వేసి ఉన్న ఇండ్ల తాళాలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతారు.ఈ ముఠా సభ్యులు ఈ మధ్య కాలంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లి,కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్,చింతకుంట ప్రాంతంలో జరిగిన 04 దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగతనాలను నియంత్రించాలని ఉద్దేశంతో కరీంనగర్ రూరల్ ఏసిపి సీసీఎస్,కొత్తపల్లి పోలీసులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి దొంగలను గుర్తించారు.ఈ నెల 3న ఈ ముఠాలోని ప్రధాన నిందితుడు ప్రదీప్ ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు, నిందితుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన కొత్తపల్లి ఎస్ సాంబమూర్తి,కానిస్టేబుళ్లు షరీఫ్,శ్రీనాథ్, ఖదీర్ లను కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం నగ్రాలే,ట్రైనీ ఐపీఎస్ అధికారిని వసుంధర యాదవ్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హిందువులు హలాల్ ఆహారాన్ని త్యజించాలి

**చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



*చొప్పదండి, మార్చి 4 (ప్రజాజ్యోతి):* హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే స్వీకరించాలని హలాల్ ను త్యజించాలని చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో మంగళవారం హిందు చైతన్య వేదిక ఆధ్వర్యంలో హలాల్ వద్దు – జట్కా ముద్దు పేరుతో దేశాయిపేట మాజీ సర్పంచ్ గుంట రవి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక నిజమైన హిందువు హిందువుగా, ముస్లిం ముస్లిం గా, క్రైస్తవుడు క్రైస్తవుడుగా జీవించడమే నిజమైన సెక్యులరిజమని అన్నారు. హిందువులు నూటికి నూరు శాతం తన ఆచార వ్యవహారాలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇళ్లల్లో జరిగే శుభ అశుభ కార్యక్రమాలలో హలాల్ మాంసాన్ని వడ్డించడం వలన విందుకు హాజరైనటువంటి హిందువులు ఇబ్బంది పడుతున్నారని అందుచేత కేవలం జట్కా మాంసాన్ని మాత్రమే వడ్డించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గడ్డం రమేష్ చైతన్య గీతాలు ఆలపించారు.కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ ధ్యావా సంతోష్ కుమార్, గుర్రం ఆనంద రెడ్డి, పాకాల మహేష్, కనకం శ్రీనివాస్, ముదిగంటి సురేష్ ముదిగంటి అశోక్, గుండె వెంకటేష్, దండే రవీందర్, రావకొండ రమేష్, పెరుమాండ్ల రవి, పాకాల మోహన్, దుబ్బాక మల్లేశం, వడ్నాల శశిధర్, సింగిరెడ్డి ప్రకాష్ రెడ్డి, వెల్మ మల్లవ్వ, పెరుమాండ్ల అంజయ్య తొట్ల నరసయ్య పెరుమండ్ల తిరుమల, పెరుమాండ్ల భారతవ్వ, పాకాల ఎల్లమ్మ, పంజాల జమున, పాకాల సుశీల, పెరుమాండ్ల రేణుక కందుల సత్తవ్వ నీరటి భీమయ్య పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్...

(మొదటి పేజీ తరువాయి...)



తీర్చిదిద్దుతున్న మహనీయుడు మోదీ పట్ల ఉన్న అభిమానాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో చూపించారని, వారందరికీ బిజెపి పక్షాన వందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని నిలబెట్టలేని కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లు బిజెపిని ఒడగొట్టడానికి అనేక కుట్రలు చేశాయని, ఆ రెండు పార్టీలు ఎన్నికల్లో ఒకటయ్యాయని , లోపాయికారి ఒప్పందాలతో కోట్ల రూపాయలను పుట్నాలు పంచినట్టు పంచిన వాళ్లకు వ్యతిరేక తీర్పునిచ్చారన్నారు. 317 జీవో కోసం వ్యతిరేకంగా ఆనాడు కరీంనగర్ లో కొట్లాడిన బిజెపి కార్యకర్తలను ఉపాధ్యాయులు మర్చిపోలేదన్నారు. ఆరోజున కెసిఆర్ కు భయపడి ఏ ఉపాధ్యాయ సంఘం కూడా కొట్లాడడానికి ముందుకు రాలేదని , కేవలం తపస్ ఒక్కటే ఉపాధ్యాయులకు అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఆర్సి , 5 డి ఎ , గ్రాటివిటీ, పెన్షన్ లాంటి అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లను తప్పకుండా ఇవ్వాలన్నారు. పైసలు ఆపడానికి గత కెసిఆర్ లాంటి మూర్ఖుడు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు వయో పరిమితిని పెంచారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంబిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఎంతో ఇబ్బంది పడుతున్నారాన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని , దీనికి ప్రధాన కారణం ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లేనన్నారు. దాదాపు 7,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి , ఎంతోమంది మంత్రులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వచ్చిన ఆ ఎన్నికల్లో కూడా వారికి నిరాశ ఎదురవుతుందని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి మనస్ఫూర్తిగా గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో, దిశా నిర్దేశంలో ఇది మూడో విజయమన్నారు. ఇలాంటి విజయాలు ఇంతటితో ఆగవని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందని, కిషన్ రెడ్డి నాయకత్వంలో లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి శక్తి చాటి చెబుతామని, వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్, మేయర్ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను గెలిపించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు.

# చొప్పదండిలో బిజెపి విజయోత్సవ సంబురాలు



*చొప్పదండి, మార్చి 4 (ప్రజాజ్యోతి):* భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందని అన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేకపోయాయని అన్నారు. బిజెపికి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన బిజెపి అండగా ఉంటుందని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ 317 జీవోను రద్దు చేయాలని చేసిన పోరాటాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ఇంతటి చారిత్రాత్మకమైన గెలుపును అందించారని అన్నారు. తెలంగాణ ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భైరాగోని కిట్టు గౌడ్, బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, నాయకులు బత్తిని ప్రశాంత్, ఎడవెల్లి రాజారాం, జిట్ట కుమార్, చల్ల అనూష్, సిరిపురం గంగారాం, కోటగిరి ప్రశాంత్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, మారుతి తదితరులు ఉన్నారు.

# సీసీ కెమెరా ఏర్పాటుకు కృషి చేయాలి

**మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్**

*సుల్తానాబాద్, మార్చి 4 (ప్రజాజ్యోతి)*



గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అదుపులో ఉంచాలంటే నిఘా నేత్రాలు ఎంతో ఉపయోగపడుతుందని మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ అన్నారు ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ కొమురయ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం సీసీ కెమెరా ఏర్పాటు కొరకు పలువురు నాయకులతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ మాట్లాడుతూ గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరా కీలక పాత్ర పోషిస్తుందని ఎలాంటి ఘటనలు జరిగిన కొద్ది సమయంలోనే నిందితున్ని గుర్తించవచ్చని గ్రామానికి నిఘానేత్రం ఎంతో అవసరమని సూచించారు పార్టీకి అతీతంగా నాయకులు గ్రామ ప్రజలు ముందుకు వచ్చి సిసి కెమెరా ఏర్పాటుకు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నమనేని కొండల్ రావు అడ్వకేట్ భానుచందర్ రావు కల్లెపల్లి శంకర్ ఎలిగేటి సదానందం వేగోళం మల్లికార్జున్ పదాల శంకర్ గాలి పెల్లి రాజమల్లు తోపాటు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ లేక సమస్యలతో సతమతమవుతున్న రైతులు

**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి), మార్చి 4**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో గల తహసిల్దార్ కార్యాలయంలో భూములు కొలిచే సర్వేలు లేక నెలల తరబడి భూ సమస్యలు ఉన్న రైతులు సమస్యలు పరిష్కారం కాక ఇబ్బంది లకు గురికావాల్సి వస్తుందని పలు గ్రామాల్లోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్వేర్ లేకపోవడంతో భూములు అమ్మిన వారు కొన్నవారికి భూమి కొలత కొరవవలసి ఉంటుంది అలాంటి భూ సమస్యలు లక్షల రూపాయలు వెచ్చించి భూమి అమ్మిన కొన్న వాళ్లు సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయని వాపోతున్నారు లక్షల రూపాయలు వెచ్చించి తహసిల్దార్ కార్యాలయం నిర్వహిస్తున్న ప్రభుత్వం సర్వేర్ నియమించకపోవడం ఏమిటి అని పలువురు విమర్శిస్తున్నారు సర్వేర్ లేక భూ సమస్యలు పెయింటింగ్లో ఉంటున్నాయని తెలిసిన సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని సర్వేర్ను నియమించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# కేపీఎస్ విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్







**కోరుట్ల మార్చి 4 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఎల్ఈడి బల్బుల తయారీ చేయడం నిర్వహించినట్లు కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు! మన గ్రామంలో మన జిల్లాలో, మన రాష్ట్రంలో, మనదేశంలో ప్రాడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, లోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాదాన్యత ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా! ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని ఈ వర్క్ షాప్ లో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని 500 ల ఎల్ఈడి బల్బులను స్వయంగా తయారు చేశారని ఈ సదస్సు లో విద్యార్థులకు లెడ్ బల్బ్ లో వాడే వివిధ కాంపొండ్స్ పై అవగాహన ,పవర్ సేవింగ్ వివిధ అంశాలపై అవగాహన కల్పించిన మల్లేశం సార్ ను కెపిఎస్ ప్రిన్సిపాల్ స్టూడెంట్స్ టీచర్స్ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ముందు ముందు నిత్య జీవితంలో ఉపయోగపడే రియల్లీస్టిక్ ప్రాక్టికల్ వర్క్ షాప్ నిర్వహిస్తామని అన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే

**కోరుట్ల మార్చి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**



తెలంగాణ సోషల్ వె ల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూ ల్స్ సెక్రటరీ అలుగు వర్షిణిని కోరుట్ల ఎమ్మె ల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవా రం కలిశారు. కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్ లోని బీఏ స్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలను రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలని కోరారు. ఇటీవల కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని సెక్రటరీకి తెలిపారు. విద్యార్థులకు ప్రయోగశాల (ల్యాబ్) ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ సంస్థల పరిధిలో ఉన్న కోరుట్ల మహిళ బీఏస్సి వ్యవసాయ కళాశాల ఈ అనుబంధం ద్వారా విద్యార్థులకు మెరుగైన వనరులు, అధ్యాపకులు, పరిశోధన అవకాశాలకు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ అనుబంధం ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. సరిపోని కళాశాల పాఠశాల భవన సదుపాయాలు, తీవ్రమైన మౌలిక సదుపాయాలు ఈ కళాశాల ఎదుర్కొంటుదని అన్నారు. బాలికల విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు, అదనపు గదుల వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని, వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. వ్యవసాయ విద్యకు శిక్షణ, ప్రయోగశాల అవసరం అయినప్పటికీ ఈ కళాశాలలో ప్రయోగశాల లేదని అత్యాధునిక పరికరాలతో ఆధునిక ప్రయోగశాల స్థాపనకు అవసరమైన నిధులను అందించాలని కోరారు.

# తడి, పొడి హానికరమైన చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన



**కోరుట్ల మార్చి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**



స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 లో భాగంగా కోరుట్ల మున్సిపల్ మున్సిపల్ కమిషనర్. ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు వార్డుల లో పరిసరా ల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధ పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లా డుతూ, ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే వ్యర్థాలు, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి, తడి చెత్త ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్త నీలిరంగు డబ్బాలో వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని కోరారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తామని, పొడి చెత్తను డి.ఆర్. సి.సి, సెంటర్ కు తరలిస్తామని అన్నారు. కావున తడి చెత్త, పొడి, హానికార చెత్తను వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

# తెలంగాణ బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా'వడ్లకొండ లక్ష్మణ్'



**కోరుట్ల మార్చి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**

తెలంగాణ బిసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోరుట్ల పట్టణానికి చెందిన వడ్లకొండ లక్ష్మణ్ ను నియమిస్తూ శాశ్వత రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ సోమవారం రోజున నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్లకొండ లక్ష్మణ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్, డాక్టర్ అబ్దుల్. కలాంల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల శ్రేయస్సుకు పాటుపడతానని, ఏ సమస్య అయినా నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు, రిటైర్డ్ హైకోర్టు జడ్జి నక్క బాలయోగి, సీనియర్ పాత్రికేయులు, సలహాదారులు పాశం యాదగిరి, మాజీ ఐఏఎస్ అధికారి, సలహాదారులు టి.చిరంజీవులు, ప్రొఫెసర్ బాలయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఏమ్మెల్సీ ఎన్నికల్లో మల్కకొమురయ్య ఘనవిజయం

## సంబరాలు జరిపిన బీజేపీ కార్యకర్తలు

**జగిత్యాల టౌన్ మార్చి 4 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-అదిలాబాద్-మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య గారి గెలుపును పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాలు జరిపారు ఈ విజయోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ ఈ విజయాన్ని కార్యకర్తలకు ఉపాధ్యాయులకు అంకితం చేస్తూ రానున్న రోజుల్లో గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారానికి తీసుకొచ్చే దిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని చెప్పి, తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల్లో ఇదే ఉత్సాహంతో రెట్టింపు సీట్లను కైవసం చేసుకోవాలని చెప్పి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బిజెపి జిల్లా కోశాధికారి దశరథ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, బిజెపి అర్బన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ సింగ్ గదాసు రాజేందర్, తిరుపురం రాంచందర్, ఇట్యాల రాము, మర్రిపల్లి సాగర్, గుండేటి గోపి,రాపర్తి రాజు, కాయితి శంకర్, జున్ను రాజేందర్, భూమి రమణ, మర్రిపల్లి సత్యం, మామిడాల రాజగోపాల్, కవిత, మేడిపల్లి పుష్ప రెడ్డి, మధురిమ, మేకల లక్ష్మి. భానుప్రియ, సోమ లక్ష్మి కడార్ల లావణ్య కొక్కు రాములు ఒడ్నాల మహేష్ మంచే రాజేష్, కస్తూరి లక్ష్మారెడ్డి పుప్పాల ప్రభాకర్ సిరికొండ శ్రీనివాస్లింగారెడ్డి, కొప్పు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పలు స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన వైద్యాధికారులు



జగిత్యాల, మార్చి 4, (ప్రజా జ్యోతి)

జగిత్యాల జిల్లా పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను రాష్ట్ర, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు స్కానింగ్ సెంటర్లను ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ లో బాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లలోని రికార్డులను,స్కానింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు మోతేవాడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫారమ్ ఎఫ్ లు సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డేకాయ్ ఆపరేషన్ కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ సాయి సుధా, సఖి కోఆర్డినేటర్ లావణ్య, అశ్విని, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, మరియు ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి కాలం ముగిసిన కానీ వాహనాల మీద స్టిక్కర్లు వేసుకొని యొదేచ్ఛగా తిరుగుతున్న నాయకులు




జగిత్యాల,మార్చి 4, (ప్రజాజ్యోతి)

సర్పంచుల, జడ్పిటిసి, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన కానీ వాహనాలపై మాజీ అని పెట్టుకోకుండా, తాజా అనే అర్థం వచ్చేటట్లు వాహనాల మీద కొందరు నాయకులు స్టిక్కర్లు వేసుకొని తిరుగుతున్న వైనం.

## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత



మెటపల్లి,మార్చి4, (ప్రజా జ్యోతి)

ఇంటి పన్నును సాకాలంలో చెల్లించాలని ప్రతి ఒక్కరు మున్సిపల్ కు చెల్లించాల్సిన ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లతా సూచించారు.అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత మెట్పల్లిలో ఇంటి నీటి పన్ను ట్రేడ్ లైసెన్స్, ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీకి కట్టవలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లు, ట్రేడ్ లైసెన్స్ సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్, టిపి ఓ రాజేంద్రప్రసాద్, ఆఫీసర్ మిర్జా అజ్మతుల్లా బేగ్, టిపి ఎస్ అశోక్,ఆర్ ఐ అక్షయ్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ తదితరులు వున్నారు.

## ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గెలుపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు





కోరుట్ల మార్చి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

ఎమ్మెల్సీ ఎన్నికల పలితాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ విజయం సాధించిన సందర్భంగా కోరుట్ల పట్టణ బిజె పి అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, టీచర్ ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్ సుధవేని మహేష్, పట్టణ కన్వీనర్ అక్కెనపెల్లి వెంకటరమణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఇట్యాల నవీన్, చెట పెల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, సీనియర్ నాయకులు తిరుమల వాసు, చిరుమల్ల ధనంజయ్, ఉరుమడ్ల చరణ్, పొతుగంటి శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, ఎర్ర రాజేందర్, కముటం ఉదయ్, బిజెవైయం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందు, నాయకులు సాడిగే మహేష్, తోట దుర్గాప్రసాద్, చింతకింది గోపాల్, ఓం ప్రకాష్, ఎంఏ తహర్, నెమూరి విజయ్, గడ్డం రాజశేఖర్, పంబాల అజయ్, తైదల ప్రశాంత్, దా మ శ్రవణ్, ఉప్పులుటి రాఘవులు, రాధరపు సత్యనారయణ, మిట్టపెల్లి రవీందర్, హన్మంతు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు నవ శకానికి నాంది

### – తపస్ ఉపాద్యాయ సంఘం



జగిత్యాల ,మార్చి 4, (ప్రజా జ్యోతి)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీతో మల్కా కొమురయ్య గెలుపొందడం నవ శతానికి నాంది లాంటిదని తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావులు అన్నారుతపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య విజయం సాధించగా తపస్ ఆధ్వర్యంలో జగిత్యాల తాసిల్ చౌరస్తా వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు నిర్వహించుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవయ్య మాట్లాడుతూ గతంలో తపస్ మద్దతుతో గెలిచిన ఎమ్మెల్సీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికార పార్టీ అండదండలతో ఉపాధ్యాయుల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. గత ఆరేళ్లుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఉపాధ్యాయ లోకం ఆక్రోశంతో,ఆవేదనతో ఉందని, వారి ఆక్రోశాన్ని ఓట్ల రూపంలో వేసి మల్కా కొమురయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. జాతీయ వాదానికి మద్దతు పలికి కొమురయ్య గెలుపుకు సహకరించిన ప్రతి ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్నల రాజశేఖర్ రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గడ్డం మైపాల్ రెడ్డి చెరుకు మహేశ్వర శర్మ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లైన్ మెన్ దివాస్ వేడుకలు





కోరుట్ల మార్చి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల సబ్ స్టేషన్ టౌన్ 1 విద్యుత్ కార్యాలయంలో జాతీయ లైన్మన్ దివాస్ రోజును పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగులందరికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా లైన్మేన్ దివాస్ యొక్క ప్రాముఖ్యతను చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో టౌన్ ఏఈడి ఆంజనేయ రావు శ్యామ్ రావు సబ్ ఇంజనీర్ శశిధర్ గారు లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రావు నారాయణ గారు లైన్మెన్ వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాస్ అసిస్టెంట్ లిన్మెన్ రమేష్ కిరణ్ గంగా రాం తిరుపతి ప్రశాంత్ మరియు అన్మనెడ్ రవి గణేష్ విద్యుత్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు



చిగురుమామిడి, మార్చి 04, (ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బింగి చిరంజీవి(30) అనే యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.మర్చి 1న సాయంత్రం నాలుగు గంటల సమయంలో వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో చిరంజీవి తల్లి బింగి గౌరవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.తప్పిపోయిన యువకుడిని ఎవరైనా చూసినట్లయితే చిగురుమామిడి ఎస్సై ఫోన్ నెంబర్ కు 8712670772 సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.చిరంజీవి కరీంనగర్,హుస్నాబాద్, చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారని తెలిపారు.

# జాతీయ లైన్ మెన్ దినోత్సవం

– లైన్ మెన్ సాహసోపితమైన విధులు

– విద్యుత్ శాఖలో లైన్ మెన్ కష్టాలు

– సర్కిల్ కార్యాలయాల్లో లైన్ మెన్ దినోత్సవ వేడుకలు







*జగిత్యాల్ టౌన్, మార్చ్ 4, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లాలోని పలు విద్యుత్ సర్కిల్ కార్యాలయంలలో జాతీయ లైన్ మెన్ దినోసత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు వారి వారి దించర్యలను, విధులను గురించి మాట్లాడుతూవిద్యుత్ లైన్ మెన్ కార్మికులు ప్రతి రోజు విద్యుత్ నడుస్తుండగా మరియు విద్యుత్ ను నిలిపివేస్తూ ప్రజలకు వారి సేవలను విద్యుత్ లైన్లపై ఉండి ప్రాణాలకు తెగించి పని చేస్తుంటారు.వినియోగదారులకు మెరుగైన,నాణ్యమైన, నిరంతర సత్వరమైన సేవలందించడంలో ప్రాణాలను సహితం పణంగా పెట్టి రాత్రనక, పగలనక, ఎండనక, వాననక నిరంతరం శ్రమిస్తూ విద్యుత్ సంస్థ సర్వతో ముఖాభివృద్ధి శక్తి వంచనలు లేకుండా కృషి చేస్తున్న క్షేత్రస్థాయి లోని సాంకేతిక సిబ్బంది.వర్షాకాలంలో అయితే భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతాయి అలాంటి సమయంలో విద్యుత్తు కు ఎలాంటి అంతరాయం, అవాంతరాలు రాకుండా ఉండాలని, ఒకవేళ అంతరా యం వస్తే తెలుసుకొని కొద్దిసేపట్లోనే దాన్ని సరి చేస్తూ ఎండనకా వాననక విద్యుత్ కార్మికులు అన్నింటి నీ తట్టుకొని వాళ్ల ప్రాణాలని సైతం లెక్కచేయకుండా విద్యుత్ కార్మికులు చీకటిలో ఉండకుండా ప్రతి ఒక్క ఇంటిలో విద్యుత్ కాంతులతో విర జిల్లాలని పనిచేస్తుంటారు.కానీ విద్యుత్ శాఖలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి సంస్థ మనుగడలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి పని భారం ఒకవైపు విద్యుత్ శాఖ లో సబ్ స్టేషన్ ఆపరేటర్ల కొరత, సిబ్బంది కొరత ఉన్న దగ్గర సబ్ స్టేషన్ ఆపరేటర్ల పని భారం ఏఈ,లైన్ మెన్, అసిస్టెంట్ లైన్ మెన్లు విధులు నిర్వహిస్తున్న వీరికి పని భారం ఎక్కువ విద్యుత్ శాఖలో వేరే పనులు కూడా మీరే చేస్తుంటారు, పని భారం ఎక్కువ వేతనాలు తక్కువ ఉన్న ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారు. కరెంటు కార్మికుల కన్నీటి గాధ వెలుగులు అందించే అన్నలకు బతుకు అంత బాధ ప్రపంచానికి వెలుగును అందిస్తారు కానీ వారి జీవితాలలో వెలుగు నింపుకోలేని నిస్వార్ధ కార్మికులు

### 'కరెంటు కార్మికులు' వీరి వృత్తి వీరి ప్రాణానికి సంకటం

లైన్మెన్ గా పనిచేసే వారు ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే రాత్రనక,పగలనక దానికి సరి చేయాల్సి ఉంటుంది అందుకోసం విద్యుత్ స్తంభం ఎక్కి లైన్ మెన్స్ కష్టపడి పని చేయాల్సిందే. కరెంటు పోతే చాలు అందరూ వీరిని తిట్టుకుంటారు కరెంటు రాగానే హమ్మయ్య! వచ్చేసింది అనుకుంటారు.అంతేగాని మన విద్యుత్ సమస్యలు పరిష్కరించే లైన్ మెన్ ల కష్టాలను మాత్రం ఎవ్వరు గుర్తించరు. ప్రమాదం అంచున నిలబడి గంటల తరబడి కరెంటు స్తంభాలపై నిలబడి పని చేయాల్సిన పరిస్థితులు కూడా ఎదురవుతాయి. అలా స్తంభంపై విద్యుత్ తీగలు సరి చేస్తూ ఆకస్మికంగా విద్యుత్ సరఫరా కావడంతో షాకుకు గురై మరణించిన వారు ఎందరో ఉన్నారు చాలామంది విద్యుత్ తీగలతో చిక్కుకొని విద్యుత్ స్తంభం పైన ప్రాణాలు కోల్పోయిన వారు చాలా మంది అందుకే వీరి వృత్తి వీరి ప్రాణానికి సంకటం. అందరి ఇండ్లలో కాంతులు నింపే లైన్ మెన్లు ఈరోజు వారి వారి సర్కిల్ పరిధిలలో సంబరాలు జరుపుకున్నారు.

# ఈ నెల 9న పద్మశాలీ మహాసభలు

*గోదావరిఖని , మార్చి 4 (ప్రజాజ్యోతి)*



హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈనెల 9న 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ నిర్వహించ తలపెట్టినట్లు పలువురు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు.మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీ శివాలయంలో పద్మశాలి సేవా సం ఘం కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ 17వ అఖిల భారత 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ సభలకు ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు.పద్మశాలియులు అధిక సంఖ్యలో హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని కోరా రు.అనంతరం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నిలయ్య,తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ బుర్ర లక్ష్మినారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెటి రాజేష్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చందు పెగడ,పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్,ఆర్ ఎఎస్ మూర్తి, సిరిపురం నర్సయ్య,గుండెటి శంకర్, అన్నల్ దాస్ శ్రీనివాస్,బొద్దుల వేణు,కన్నం ప్రభాకర్,రాజేష్,దాసరి శ్రీనివాస్, బండారి స్రవంతి, తౌటం శాంతి,చింతల రాజేందర్,నాగేశ్వర రావు, సోడాల శ్రీను,బొడ్డుల శ్రీను పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

*పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి –04:*



పెద్దపల్లి జిల్లాలో బుధవారం అనగా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీకి యత్నం



*జగిత్యాల టౌన్,మార్చి 4, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈరోజు తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీకి యత్నించారు. ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది గుర్తించి సబ్ రిజిస్ట్రార్ కు సమాచారం ఇవ్వడంతో వారు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. విలువైన పత్రాల కోసం చోరీకి యత్నించినట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు





*జగిత్యాల టౌన్, మార్చి 4, (ప్రజా జ్యోతి)*



జగిత్యాల పట్టణంలోని గాయత్రి కిట్టి పార్టీ వారి ఆధ్వర్యంలో మహిళలు ముందోస్తుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలలో మహిళలు ముందుగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు తరువాత మహిళలు ఒకరికొకరు మహిళదినోత్సవా శుభాకాంక్షలు తెలుపుకొని చిన్న పిల్లల ఆట పాటలలో మునిగి తేలారు ఈ వేడుకలలో మహిళలు మా ప్రతినిధి తో మాట్లాడుతూ ఈ మహిళ దినోసత్సవాన్ని ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు అని. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల ను గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది అని. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు అని తెలిపారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులను ధరించి ప్రత్యేకంగా వుంటారు అని అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోసత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8 తేదీ ననే జరుపుకుంటారు అని పేర్కొన్నారు.